జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ


## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు : 14



2 లో..

నాగం వర్షిత్ రెడ్డిని తక్షణమే బిజెపి జిల్లా అధ్యక్షుడు పదవి నుండి తొలగించాలి



2

## బుద్ధ వనములో ప్రముఖుల సందడి

## న్యూ ఇయర్ వేడుకలలో
# జాగ్రత్తలు పాటించాలి

**ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు**

**జిల్లా వ్యాప్తంగా బందోబస్త్ తో పాటు పెట్రోలింగ్,**

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట ప్రతినిధి :నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు.ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని, పోలీసు వారి సూచనలు పాటించాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి వేడుకలు నిర్వహించుకునే వారు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేడుకలు జరుపుకునే వారు కుటుంబంతో కలిసి ఇంట్లోనే ఉత్సవాలు జరుపుకోవడం మంచిదని, ప్రమాదకరంగా ఉత్సవాలు జరుపుకోవద్దన్నారు.అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు,డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు.




## ఇందిరమ్మ
# చీరల పంపిణీ

**చిట్యాల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామం లో ప్రభుత్వం మహిళలకు ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ చీరలను సర్పంచ్ బత్తుల లక్ష్మి ప్రసన్న మహిళలకు పంపిణి చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ చీరలను తిసుకోవాలని అన్నారు. మహిళా సంఘం సభ్యులు నూతన పాలక వర్గాన్ని సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఆకుల కృష్ణ, వార్డ్ మెంబర్ లు బడే రవి, బోడిగే రాధిక, బోడిగే ఇందిర,కుంభం కిష్టయ్య, రాచకొండ శ్రీను,కురుమర్తి బిక్షం, రత్నం నాగరాజు,కసర్ల లక్ష్మిదేవమ్మ, బుస్సు వరప్రసాద్, మహిళా సంఘం సభ్యులు పిల్లి అలివేలు, బండ అలివేలు, సీమ నవీన, దోర్నాల రామచంద్రయ్య, బోడిగే బాలరాజు, పాల్గొన్నారు.



## యాదగిరిశుని దర్శనానికి పోటెత్తిన భక్తులు.

**కిక్కిరిసిన ఆలయ పరిసర ప్రాంతాలు...**



2

## యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని
# సందర్శించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్.

**యాదగిరిగుట్ట డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ శుక్రవారం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. కుటుంబ సమేతంగా లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టెంపుల్ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే గణేష్ కు ఆలయం మర్యాదల ప్రకారం స్వాగతం పలి కారు. ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.



# బుద్ధ వనములో ప్రముఖుల సందడి







**నాగార్జునసాగర్,డిసెంబర్,26 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని శుక్రవారం పలువురు ప్రముఖులు సందర్శించరుమద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి దండపాణి సతీసమేతంగా నాగార్జునసాగర్ ని సందర్శించారు.విజయ విహార్ టూరిజం వసతి గృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి,సాగర్ ఎస్ ఐ ముత్తయ్య,నిడమనూరు కోర్టు ప్రోటోకాల్ సిబ్బంది మహేందర్ రెడ్డి,కాలిక్ లు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను,ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం బుద్ధవనాన్ని సందర్శించారు.శుక్రవారం నాగార్జునసాగర్ ని సందర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైల్వే కోర్టు న్యాయమూర్తి రమాదేవి,నల్గొండ జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ కుమార్లు కుటుంబ సమేతంగా సందర్శించారు.వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ చారిత్రక వివరాలను,బుద్ధవనం విశేషాలను వివరించారు.బుద్దవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు బుద్ధవనం కండువాలతో,బ్రోచర్లతో సత్కరించారు.అనంతరం వీరు మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు.సమావేశం మందిరంలోని బుద్ధవనం కు సంబంధించిన లగు చిత్రాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధవనం సందర్శన మధురానుభూతిని కలిగించిందని అభిప్రాయపడ్డారు.

### స్వర్గీయ సుంకరి శెట్టయ్య మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

యాదగిరిగుట్ట డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):యాదాద్రి తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో స్వర్గీయ సుంకరి శెట్టయ్య పార్థివ దేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు శెట్టయ్య మరణం బాధాకరమన్నారు.తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఒక పెద్ద దిక్కుగా ఉన్న శెట్టయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# నాగం వర్షిత్ రెడ్డిని తక్షణమే బిజెపి జిల్లా అధ్యక్షుడు పదవి నుండి తొలగించాలి

## తక్షణమే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలి

## పిల్లి రామరాజు యాదవ్ పై దాడి చేసిన వారిని తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చెయ్యాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ డిమాండ్

**నల్గొండ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పై కుట్రపూరితంగా అగ్రకుల అహంకారంతో దాడిచేయించి మీడియా ప్రతినిధుల కెమెరాలు లాక్కొని ధ్వంసం చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని బిజెపి అధినాయకత్వం తక్షణమే జిల్లా అధ్యక్షుడు పదవి నుండి తొలగించాలని శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని బీసీ యువజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ నాగం వర్షిత్ రెడ్డిని తక్షణమే బిజెపి అధినాయకత్వం జిల్లా అధ్యక్షుడు పదవి నుండి తొలగించి దాడి చేసిన వర్షిత్ రెడ్డి అనుచరులను వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కనీసం వార్డు మెంబర్ కూడా కాని మీరు రెండుసార్లు కౌన్సిలర్గా, ఇద్దరు హేమాహేమిల మధ్య ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా కాంటెస్ట్ చేసి నల్గొండ నియోజకవర్గంలో 28 వేలకు పైగా ఓట్లు తెచ్చుకున్న రామరాజు చరిష్మాను చూసి బీసీ నాయకత్వాన్ని ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని అన్నారు. బీసీలు తలుచుకుంటే మీరు రోడ్ల పైన తిరగగలుగుతారా అని అన్నారు. తక్షణమే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మిమ్మల్ని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా జరుగుతున్నటువంటి గొడవను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధుల కెమెరాలను జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి గుంజుకుని అందులో ఉన్నటువంటి మెమరీ కార్డును డిలీట్ చేయడం ఒక రౌడీ లాగా ప్రవర్తించడమేనన్నారు. అతని అహంకారం తగ్గాలంటే మీడియా సోదరులు నాగం వర్షిత్ రెడ్డి మీడియా సమావేశాలను బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, నల్గొండ పట్టణ అధ్యక్షుడు విశ్వనాథుల శివకుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, జిల్లేపల్లి సాయి, కొడదల శంకర్, కంబాలపల్లి అనీల్ కుమార్, మహమ్మద్ సలీమ్, బద్దం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిశుని దర్శనానికి పోటెత్తిన భక్తులు.కిక్కిరిసిన ఆలయ పరిసర ప్రాంతాలు...



**యాదగిరిగుట్ట డిసెంబర్26(ప్రజా జ్యోతి):**

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. గత రెండు రోజులుగా వరుస సెలవు రోజులు కావడంతో హైదరాబాద్ పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు తెలంగాణ, ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో యాదగిరిగుట్టకు తరలివచ్చారు. దీంతో నరసింహ స్వామి ధర్మ దర్శనానికి దాదాపు మూడు గంటలకు పైగా, విఐపి బ్రేక్ దర్శనానికి ఒక గంటకు పైగా సమయం పట్టింది. కొండ కింద రింగు రోడ్డు నుంచి మూడవ ఘాట్ రోడ్డు మార్గం అంత కొండపైన ఆలయ



పరిసరాలు మండపం కాంప్లెక్స్ క్యూ లైన్లు వంటి ప్రాంతాల్లో భక్తులు వారి వాహనాలతో నిండిపోయింది. వీఐపీ బ్రేక్ దర్శనానికి గంటకు పైగా సమయం పట్టింది. భక్తులు స్వామివారిని దర్శిం చుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం ప్రసాదాలను స్వీకరిం చారు. ఈ రెండు రోజులపాటు భక్తుల నుంచి భారీగా కానుకల రూపంలో ఆదాయం సమకూరినట్లు టెంపుల్ అధికారులు తెలిపారు.

# దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకయ్య

**మునగాల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

అడగాల మండలం నారాయణపురం గ్రామంలో ఈ నెల 14వ తారీఖున దళితులపై జరిగిన దాడిని ఖండించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకయ్య. నారాయణ గూడెంలో గ్రామంలో స్వయంగా ఆయనే దాడికి సంబంధించిన విషయాలపై విచారణ జరిపి బాధిత కుటుంబాలను పరామర్శించి డిఎస్పీని వివరణ అడిగి తెలుసుకున్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. కుల వ్యవక్ష లేని సమాజం కోసం గ్రామంలోని అన్ని కులాల వారితో ఈనెల 30న సామూహిక భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో , డిఎస్పి, సీఐ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్



నార్కట్ పల్లి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి ):

నార్కట్పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దోసపాటి కోటేశ్వర్ మనవడి నామకరణ వేడుక శ్రీ రేణుక ఎల్లమ్మ గార్డెన్ లో జరిగిన కార్యక్రమానికి నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి ప్రసాద్, దోసపాటి వేణు, పసునూరి శ్రీనివాస్, వెంకన్న, దోసపాటి విష్ణుమూర్తి, డాక్టర్ పాల్వాయి ప్రసాద్, నాగరాజు, పాల్గొన్నారు.

# శర్బనాపురం సర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్



ఆలేరు డిసెంబర్ 26( ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన మొగుల గాని నరసింహులు ను శుక్రవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హైదరాబాదులో వారి నివాసంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామానికి మొదటి పౌరుడు సర్పంచ్ పుట్టిన ఊరికి సేవ చేసే భాగ్యం అందరికీ రాదన్నారు. సర్పంచ్ పదవి ద్వారా ప్రజా సంక్షేమ కోసం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి అప్పుడే గ్రామ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మొగల గాని మల్లేష్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి పాల్గొన్నారు

## సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, పాస్టర్ సత్యనారాయణలకు శాలువాలతో సన్మానం

ఆలేరు డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)కొండం ఉపేందర్ రెడ్డి కాచారం సర్పంచ్గా గెలుపొందిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం దళిత సంఘాల సీనియర్ నాయకుడు గ్యార నరేష్ ఉపేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు.అదేవిధంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఆలేరు పాస్టర్ పెంద్యం సత్యనారాయణను కూడా గ్యార నరేష్ శాలువాతో




సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసా కిరణ్,ఎర్ర ప్రశాంత్,పాషా భాయ్ ,కొంపల్లి సందీప్,ధీరజ్,విజయ్ పాల్గొన్నారు.

# సర్పంచుల మోజు తీరింది

## చివరకు అప్పులు మిగిలాయి

## గ్రామాన్ని బట్టి 10 లక్షల నుండి 50 లక్షలు వరకు

## గెలుపు కోసం భూములు బంగారం ప్లాట్లు తాకట్టు

ఆలేరు డిసెంబర్ 26 ప్రజాజ్యోతి

ఎన్నికల మోజు తీరే అప్పులు మిగిలే అంటూ సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన ఆయా పార్టీల అభ్యర్థులు మనోవేదనకు గురవుతున్నారు. గ్రామంలో కొంత పేరున్న పలుకుబడి ఉన్న వ్యక్తులను దశాబ్దాలుగా పార్టీలో పనిచేస్తున్న నాయకులను ఆయా పార్టీల నేతలు ఎన్నికల బరిలో దింపారు. నిన్న మొన్న వచ్చినవాళ్లు ఎక్కడికో వెళ్లారు. నీకు వయసు అయిపోతుంది ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎదుగుతావ్ నీకు ప్రజల్లో మంచి పేరు ఉంది అంటూ వారిని పొగిడి పోటికి ఉసిగొలిపారు. నామినేషన్ వేసిన రోజు నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అభ్యర్థులు చేసిన అప్పులు ఇప్పుడు వారి మెడకు చుట్టుకున్నాయిఅప్పుల ఊబిలో అభ్యర్థులు గెలుస్తామని ధీమాతో సర్పంచ్ అభ్యర్థులు అందెన కాడికి అప్పులు చేశారు. స్థిరాస్తులు కొందరికి ఉండగా మరికొందరి అప్పులు తెచ్చారు. ఎన్నికల్లో ఓటమి చెందగానే తెచ్చిన అప్పు గుర్తుకు వచ్చి భయాందోళనలకు గురవుతున్నారు. తమకు మించిన శక్తితో ఎన్నికల్లో విందు, నగదు ,పంపిణీ , పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన అభ్యర్థులు పరాజ్యం చెందడంతో ఆ కుటుంబానికి అప్పులు వుచ్చులా మారాయి.పోటాపోటీగా ఖర్చు కొద్దిగా ఎక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీలో 50 లక్షల కు పైగా ఖర్చు చేయడం సర్పంచి ఎన్నికల వేడికి తెలియజేస్తుంది. ఆయా పార్టీల కార్యకర్తలు పలువురు చోట నాయకులు ముందు తోచడం తో వారు సర్పంచిలో బరిలో నిలిచారు. పోలింగ్ కు ముందు రోజు రాత్రి ప్రత్యర్థులకు మందు విందు పార్టీలతో పాటు ఖరీదైన బహుమతులు మటన్ చికెన్ మొబైల్ రీఛార్జిలు ప్యాకేజీలు




ఇచ్చారు. ఒక్క ఓటు కూడా మిస్ కావొద్దు అని పట్టుదలతో వ్యూహాలు రచించారు. డిమాండ్ ఉన్న పంచాయతీలో ఒక్క ఓటుకు 2000 నుంచి 6000 వరకు కూడా ఇచ్చారు. మేజర్ గ్రామపంచాయతీలో ఖర్చు కోటి రూపాయలు రావడం గమనర్వం. ఒక్కొక్క చోట ఇద్దరు లేదా ముగ్గురు పనిలో ఉండి పోటీ తీవ్రంగా మారి లెక్కకు మించి ఖర్చు చేశారు.ఓటర్లలో పలకరింపు లేకపోవడంతో ఓటమి సర్పంచ్ పోటీలో బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను సరైన రీతిలో పలకరించకపోవడంతో ఓట్లు మైనస్ అయి ఓడిపోవడంతో మనోవేదన భావంతో ఉన్నారు. గ్రామాలలో ఇద్దరు లేదా ముగ్గురు పోటీలో ఉంటే ఒకరు మాత్రమే గెలుస్తారు. ఓడిన అభ్యర్థులు అప్పులు తెచ్చి తీర్చలేని పరిస్థితిలో ఉన్నారు. ఎన్నికలలో నిలబడే ముందు ఖర్చు ఎంత చేయాలి అనేదానిపై ముందుగా ఆలోచన చేసి ఖర్చు పెట్టే విధంగా పెట్టాలి.

# క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

ఆత్మకూర్ ఎం డిసెంబర్ 26(ప్రజా జ్యోతి)

ఆత్మకూర్ పట్టణంలో క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మోడ్రన్ కబడ్డీ జిల్లా జట్టుకు స్థానిక సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ క్రీడా దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ ఎంపీటీసీ యాస కవిత



ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గడ్డం సతీష్, ఎండి అజీముద్దీన్, మజ్జిగ రాంబాబు, పీఈటీ ఉప్పలయ్య, నాతి రాము, బూడిద సాయి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని తెలిపారు

# చిలుకూరు ఎస్సై నీ సస్పెండ్ చేసే వరకు పోరాటం ఆగదు..

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 5వ రోజు కొనసాగుతున్న దీక్ష

మఠంపల్లి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)చిలుకూరు ఎస్సై ని సస్పెండ్ చేసే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు అన్నారు.మఠంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.కర్ల రాజేష్ మృతికి కారకులైన ఎస్సై సురేష్ రెడ్డి ని మరియు పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మఠంపల్లి మండల అధ్యక్షులు ఎంఎస్పి పార్టీ మండల ఎంఎస్పి పార్టీ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 5వరోజుకు చేరుకున్న దీక్షలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి సస్పెండ్ ను అధికారికంగా ప్రకటించేంతవరకు ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ధర్నాలు నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి అధ్యక్షులు కస్తాల వెంకటేశ్వర్లు,వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు అమరవరపు సైదులు,మండల అధికార ప్రతినిధి కూరాకుల నరసయ్య, మఠంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కూరాకుల సైదులు,చెన్నయిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు మరియు తుపాకుల శ్రీను,కుర్రి సతీష్, మండల సీనియర్ నాయకులు గ్రామ నాయకులు దీక్ష లో పాల్గొన్నారు.



# మద్యం దుకాణాల అక్రమ దోపిడిపై ఉద్యమం తప్పదు

## ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎడవెల్లి బాటసారి



గరిడేపల్లి మండలంలో మద్యం దుకాణాల నిర్వాహకులు ఎమ్మార్పీ ధరల కన్నా ఒక్కో బాటిల్ పై అదనంగా 15 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తూ సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎడవెల్లి బాటసారి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూహుజూర్నగర్ నియోజకవర్గంలో మద్యం దుకాణాలు సిండికేట్ గా మారి,బెల్ట్ షాపుల పేరుతో ప్రతి గ్రామంలో అక్రమ విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి,ఆప్కారి శాఖను సైతం తలదన్నేలా వ్యవహరిస్తున్నా యన్నారు. ఈ అక్రమ దందా బహిరంగంగా సాగుతున్నా ఆప్కారి అధికారులు మాకు సమాచారం లేదు అంటూ బుకాయించడం దారుణం అని విమర్శించారు. మద్యం దుకాణాల అక్రమంగా దోచుకుంటున్న తీరు చూస్తే కళ్ళు చెదిరిపోతాయని,కేవలం ఒక్క మేజర్ గ్రామపంచాయతీ నుంచే రోజుకు 15 వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తుండగా, నెలకు దాదాపు 4.5 లక్షల రూపాయల మేర వినియోగదారుల పై అదనపు భారం పడుతోందన్నా రు. ఈ డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్తోందని? అధికారుల అండ లేకుండా ఇంత పెద్ద దందా సాధ్యమా? అని ఆయన ఆయన ప్రశ్నించారు. ఎమ్మార్పీ ధరలకన్నా ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా అది చట్ట విరుద్ధమే అని స్పష్టం చేశారు. తక్షణమే అక్రమ బెల్ట్ షాపులను మూసివేయాలని, అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని ప్రజలకు తిరిగి చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదవాడిని దోచుకునే మద్యం దుకాణాల సిండికేట్ దందాను ఎమ్మార్పీఎస్ సహించదని, వెంటనే 15 రూపాయల అదనపు వసూళ్లను ఆపకపోతే మండల వ్యాప్తంగా ఆందోళనలు,రాస్తారోకో లు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ అక్రమ దందా పై ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. మద్యం దుకాణాల నిర్వాహకులు మేమేం చేసినా చెల్లుబాటు అవుతుందనే ధోరణి వ్యక్తం చేస్తున్నారని,దీంతో వినియోగదారుల జేబులకు చిల్లు పడుతుందని మద్యం దుకాణాల ద్వారా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల విక్రయాల తీరు గ్రామాల్లో ప్రమాదకరంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వైన్ షాప్ ల అక్రమాలకు అడ్డుకట్ట లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# తండా బాటకు మరమ్మతుల పనులు ప్రారంభం.

**నాగారం డిసెంబర్ 26 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామం లో జూ చెట్ల బావి దగ్గర నుండి లంబాడి తండా వెళ్లే బాట మరమత్తులకు శుక్రవారం సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి లు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండా వాసులు రైతులు బాట గుంటలతో, కంప చెట్లతో దారి సరిగ్గా లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బంది అవుతుందని తెలియజేయగానే వెంటనే స్పందించి బాట బాగు చేయడం కోసం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలు తీర్చడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి ఉప సర్పంచ్ వల్లాల భాను ప్రకాష్ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విద్యాసాగర్ రెడ్డి వెంకట్ రెడ్డి రెడ్డిమల్ల విజయ, వార్డ్ మెంబర్లు రావుల యాదమ్మ సత్తయ్య, కడియం నరేష్, భాషగాళ్ల ఉష, బాషమళ్ళ బాబు, మరియు కాంగ్రెస్ నాయకులు జంపాల జన్నయ్య, కల్లెట్లపల్లి రమేష్, జంపాల రవి, వెంకన్న, రేఖ్య నాయక్, అలకుంట్ల శ్రీను, నాయక్, యూత్ అధ్యక్షులు కన్నబోయిన మహేష్, సందీప్,మురళి, లతీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అనేక ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర సీపీఐది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): శ్రమజీవుల చెమట,పేదవాడి పిడికిలి నుంచి పుట్టిన పార్టీ సీపీఐ అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం బొమ్మగాని ధర్మబిక్షం ప్రాంగణంలో జరిగిన పార్టీ శత వార్షికోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఇటీవల శ్రీలంకలో జరిగిన ఎన్నికలు,అమెరికాలోని న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ఘనవిజయం సాధించడం జరిగిందన్నారు. భారతదేశంలో గత వంద సంవత్సరాలుగా ప్రజా సంక్షేమమే ముఖ్యంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐది అని అన్నారు. ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కావాలని ఢిల్లీ నగరంలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సుమారు ఒకటిన్నర సంవత్సరాల పాటు




అలుపెరుగని పెరుగని పోరాటంతో మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవడం కమ్యూనిస్టుల విజయమని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2026 జనవరి18న ఖమ్మంలో నిర్వహించనున్న చారిత్రక బహిరంగ సభకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలి రానున్నట్లు తెలిపారు. ధూళిపాళ ధనుంజయ నాయుడు, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు దేవరనీ మల్లీశ్వరి, బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, అనంతుల మల్లీశ్వరి, సీనియర్ జర్నలిస్ట్ దేగల జనార్ధన్, సముద్రాల మనోహర్ బాబు, ఉప్పతల కోటమ్మ, రేగటి లింగయ్య, అయితరాజు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ను సన్మానించిన చిన్ననాటి స్నేహితులు



**హాలియా,డిసెంబర్26(ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా ఘన విజయం సాధించి ఎన్నికైన అలుగుల బ్రహ్మానంద రెడ్డి ని తన చిన్ననాటి స్నేహితులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన అలుగుల బ్రహ్మానంద రెడ్డి ని 1989-90 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన చిన్ననాటి స్నేహితులు కొత్తపల్లిలో ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామాన్ని నియోజకవర్గంలోని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని చెప్పారు. జీవితంలో ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని మిత్రులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాసులు,షేక్ జలీల్, చవ్వాకుల రాజు,వర్కాల శేఖర్ రెడ్డి,నల్లగొండ శ్రీనివాసులు,యాద సత్యనారాయణ,ఆవుల శ్రీనయ్య, సైదయ్య,షేక్ హాజీ బాబా,తరి సైదులు,పొల శ్రీనివాసులు,మద్దోజు బ్రహ్మాచారి పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమం

**చిట్యాల డిసెంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

దేశంలో ఆదాని అంబానీల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం చేపట్టనుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. సిపిఐ 100 వార్షికోత్సవాల సందర్భంగా పార్టీ జెండాను చిట్యాల లోని భువనగిరి రోడ్డులో దేశ గాని బాలరాజు ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లోడింగ్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు సంబంధించిన ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా పేరు మార్చడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు కొరకు సిపిఐ పోరాటానికి సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, దేవేందర్, దండిగా నరసింహ, రావుల చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు ఘన సన్మానం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి) :





సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులను శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నేతలు ఘనంగా సన్మానించారు. మండల వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామాలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తోపాటు ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందు గుల బాలకృష్ణ, జిల్లా నాయకులు కరెంటుతు బిక్షపతి నాయక్, గుత్త ప్రేమ్చంద్ రెడ్డి, ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, దోనూరు జయపాల్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు కరెంటుతు శ్రీను నాయక్, కుక్కల నరసింహ, మాధవరెడ్డి, గుత్తా శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తొలగించాలని వినతి

చిట్యాల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శివనేనిగుడం లో డంపింగ్ యార్డ్ తొలగించలని, డంపింగ్ యార్డ్ ద్వారా ఆ కాలనీకి ఇబ్బంది కలుగుతుందని, శుక్రవారం అవార్డుకు చెందిన ప్రజల నుంచి ఇంటి ఇంటి కి సంతకాల సేకరణ చేసి శివనేని గూడం లో ఉన్న అఖిల పక్ష నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కి కాలునికి చెందిన



పలువురు వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అఖిల పక్ష నాయకులు బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగాస్వామి, బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, సిపిఎం కార్యదర్శి బొబ్బలి సుధాకర్, అఖిల పక్ష నాయకులు రుద్రవరం సునీల్, రుద్రవరం దశరథ, కన్నె బోయన శ్రీధర్, గోకుల నరేందర్ రెడ్డి, పలమకుల అర్జున్, రుద్రవరం శ్రీకాంత్, రుద్రవరం మధు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి కథనానికి "కదిలిన విద్యార్థి లోకం"

## భువనగిరి?పోచంపల్లి రూట్‌లో బస్సులు నడపాలని డిపో అధికారికి వినతిపత్రం

## బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

:భువనగిరి?పోచంపల్లి రూట్‌లో బస్సుల కొరతపై ప్రజాజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందనగా విద్యార్థి లోకం కదిలింది. విద్యార్థులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్ యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాఘవపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



డిపో అధికారిని కలిసి సమస్యను వివరించారు. పోచంపల్లి మండలంలోని జూలూరు, కప్రాయిపల్లి, ముక్తాపూర్, మోహర్‌నగర్, భీమనపల్లి, రేవనపల్లి తదితర గ్రామాలు, అలాగే బీబీనగర్ మండలంలోని రహీంఖాన్ గూడెం, రాఘవపురం, రుద్రవెల్లి గ్రామాల నుంచి వందలాది మంది విద్యార్థులు జిల్లా కేంద్రం భువనగిరికి చదువుల కోసం ప్రతిరోజూ ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం కూడా ప్రజలు భువనగిరి, పోచంపల్లి, హైదరాబాద్ పట్టణాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు.ప్రత్యేకించి ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు చాలా అరుదుగా ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లేందుకు గంటల తరబడి బస్ స్టాప్‌ల వద్ద ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. విద్యార్థుల పాఠశాలలు, కళాశాలల సమయానికి అనుగుణంగా బస్సులు నడవకపోవడంతో వారు సమయానికి హాజరు కాలేక చదువులో వెనుకబడుతున్నారని అన్నారు.కొన్ని స్టేజీల వద్ద విద్యార్థులు ఉన్నప్పటికీ కొంతమంది


ప్రజాజ్యోతి
26 Dec 2025 - Page 4
4 ప్రజాజ్యోతి

### పోచంపల్లి... భువనగిరి బస్సులు లేకపోయే

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)

భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రం నుండి అలాగే పరిసర గ్రామాల నుండి జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన సంఖ్యలో బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రయాణం అఘోరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సులు చాలా అరుదుగా ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగులు సమయానికి గమ్యస్థానానికి చేరుకోలేకపోతున్నారు. ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే వారు గంటల తరబడి బస్‌స్టాప్‌లలో నిరీక్షించాల్సి వస్తోందని చెబుతున్నారు. బస్సుల కొరత కారణంగా ప్రజలు ప్రైవేట్ వాహనాలు, ఆటోలు ఆశ్రయించాల్సి వస్తుండగా, దీనివల్ల అదనపు ఆర్థిక భారం పడుతోందని వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు, వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పోచంపల్లి..భువనగిరి మార్గంలో బస్సుల సంఖ్య పెంచి, క్రమబద్ధమైన సర్వీసులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రవాణా సౌకర్యం మెరుగుపడితే విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు ఊరట కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థులు ఆటోల్లో ప్రయాణం చేయాల్సి వచ్చి అదనపు ఖర్చుతో పాటు ప్రమాదాల ముప్పుకు గురవుతున్నారని చెప్పారు. ఈ గ్రామాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉదయం 6:30 గంటలకు ఇంటి నుంచి బయలుదేరినా, బస్సుల కొరత కారణంగా రాత్రి 9 గంటల వరకు ఇంటికి చేరుకుంటున్న పరిస్థితి ఉందని తెలిపారు. దీని వల్ల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి భువనగిరి?పోచంపల్లి రూట్‌లో విద్యార్థుల సమయానికి అనుగుణంగా అదనపు బస్సులు నడపాలని డిపో అధికారిని కోరారు. స్పందించిన అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీసీ మండల అధ్యక్షులు సుర్వి జంగయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుయ్య కిషోర్ గౌడ్, సుర్వి బసవరాజు గౌడ్, రాగి జగదీష్, అంబటి పరుశురాం, దొంతి రెడ్డి సత్తిరెడ్డి, బండారి ఆనంద్ గౌడ్, జక్కి నరసింహ, ములగర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లో పండుగ వాతావరణం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)పక్షుల కిలకిలల మధ్య పొలాల వైపు నడుస్తున్న రైతుల అడుగులు గ్రామాలకు కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నాయి. నిన్నటి వరకు ఎండతో పగిలిన నేల, నేడు నీటితో నిండిపోయి జీవం పోసుకున్నట్టుంది. వరి నాట్లు మొదలవడంతో పొలాలు పచ్చని చీర కట్టుకున్నట్లుగా మెరిసిపోతున్నాయి. నాట్ల కోసం కుటుంబమంతా కలిసి పనిచేస్తోంది. మోకాళ్ల వరకూ నీళ్లలో నిలబడి, మాటలతో నవ్వులతో పని సాగుతోంది.గ్రామలంతా ఒక పండుగలా మారింది. ఎక్కడ చూసినా రైతుల సందడి, మహిళల పాటలు, పిల్లల కేరింతలు వినిపిస్తున్నాయి. ఈసారి పంట బాగా వస్తే చాలు అన్న ఆశ ప్రతి రైతు హృదయంలో దాగుంది. సూర్యుడు పైకెక్కుతున్నకొద్దీ చెమట



చిందించినా, రైతుల శ్రమలో అలసట లేదు. వరి నాట్లతో పాటు వారి ఆశలు కూడా పొలాల్లో నాటబడ్డాయి. రానున్న రోజుల్లో ఆ పచ్చని మొక్కలు ఎదుగుతాయని, తమ జీవితాలకు కూడా కొత్త వెలుగు తీసుకువస్తాయని రైతులు నమ్ముతున్నారు.

## రైతుల విద్యుత్ సమస్య పరిష్కారం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరుతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆత్మకూర్(ఎస్) మండలంలోని బోరింగ్ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, బోరింగ్ తండా సర్పంచ్ బిచ్చు నాయక్, కొత్త తండా సర్పంచ్ వెన్నెల పాండు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంప్లా,నాయకులు వాగ్య నాయక్, రవి నాయక్, గోవర్ధన్, కోట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపత్కాలంలో.. ఆప్త మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**మిర్యాలగూడ,డిసెంబర్ 26,( ప్రజాజ్యోతి )**

:తమతో పాటు కలిసి మెలిసి గడిపిన బాల్య స్నేహితుడుఅనారోగ్యానికి గురై ఆకాల మృత్యువాత పడి మృతి చెందడం తో స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు మిర్యాలగూడ మండలం ఆలగడపకు చెందిన అతని మిత్రులు చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ 40 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి శుక్రవారం అందించారు. ఆలగడప గ్రామానికి చెందిన 1998-99 బ్యాచ్ కు చెందిన 10తరగతి బృందం లోని షేక్ సైదులు ఇటీవల ఆనారోగ్య కారణాల తో అకాల మరణం చెందాడు. వారి మిత్రులు చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ రావు మాట్లాడుతూ తమతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు చిన్న వయసులోనే అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమన్నారు. స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యత అని అన్నారు. వారి కుటుంబాన్ని తమ చేయూత ఫౌండేషన్ ద్వారా ఎల్లవేళలా అండగా ఉండి



ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో చేయూత ఫౌండేషన్ సభ్యులు, మిత్రులు ముసిని శ్రీను, కత్తి అంజి, గంగయ్య, పూసపాటి సైదులు, మంద శ్రీను, వెంకటయ్య, మంద వెంకన్న, సురేష్, రామన్న, కాటయ్య తదితరులు ఉన్నారు.

# ఉచిత నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి. సర్పంచ్

నాగారం డిసెంబర్ 26 ప్రజా జ్యోతి.ప్రభుత్వం మూగజీవాల కోసం అందించే ఉచిత నట్టల నివారణ మందును రైతులు చేసుకోవాలని పసునూరు గ్రామ సర్పంచ్ కమటం సునీత శ్రీను అన్నారు. శు



క్రవారం ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మూగజీవాల రక్షణ కోసం నట్టల నివారణ మందులు తప్పక వాడాలని సూచించారు. 1200 గొర్రెలు 204 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి మాట్లాడుతూ జీవాలలో నట్టల వలన పారడం మరియు బరువు పెరగకపోవడం ,ప్రత్యుత్పత్తి సమస్యలు తలెత్తడం ,జీవాలు తిరిగి కట్టకపోవడం మరియు రోగ నిరోధక శక్తి క్షీణించడం వంటి సమస్యలు తలెత్తుతాయని కావున రైతులు ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసునూరు జె వి వో నాగరాజు, ఫణిగిరి ఎల్ ఎస్ ఏ మురళి , నవీన్ మరియు రైతులు ఉప్పుల వెంకన్న, ఉప్పుల వెంకటేష్ ,ఉప్పుల పెద్ద గంగరాజు, తోడుసు ప్రవీణ్ ఉప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**నూతనకల్.. డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన ధర్మారపు సురేష్ కు సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం చెక్కును పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రు మండల



యూత్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ చిర్ర శ్రీనాథ్ గౌడ్ లింగాల వెంకన్న తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**

యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి పోచమ్మవాడకు చెందిన రహీం ? రజియా దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్న తమ కుటుంబానికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిర్మాణం చేసుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని ఆనంద క్షణమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షంలో నిలబడి నిజమైన ప్రజా పాలన అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతు నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజకవర్గంలో ఇల్లు లేని అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మేకపోతు, పట్టువస్త్రాలను అందజేశారు.



# రాబోయే మున్సిపల్ ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలి

## బిజెపి రాష్ట్ర నాయకుడు సాధినేని

మిర్యాలగూడ, డిసెంబర్ 26,( ప్రజాజ్యోతి ): రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని బిజెపి రాష్ట్ర నాయకుడు సాదినేని శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. అసాంఘిక శక్తులను నిలువరించి, దేశ భద్రతను కాపాడే శక్తి బిజెపి పార్టీకే ఉందన్నారు. ఇంటింటికి పార్టీ కార్యకర్తలు వెళ్లి బిజెపి ప్రభుత్వ పనితీరును, నాయకత్వ పటిమను ప్రతి ఓటరుకు తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముత్తిరెడ్డి కుంటకు చెందిన బలమైన సామాజిక వర్గం నుండి చిలుకూరి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీని వీడి సాదినేని శ్రీనివాసరావు చిలుకూరి శ్యామ్, రేపాల పురుషోత్తం రెడ్డి,బంటు గిరి ల ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. పార్టీ పటిష్టత కోసం పనిచేస్తానని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బంటు సైదులు, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి, రాజిరెడ్డి, వేణు, దాసరాజు శివ, అశోక్, అభి, నవీన్, భాష, రవికుమార్ తదితరులు ఉన్నారు.



# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవ..స్వామివారి ఒక్కరోజు ఆదాయం 35 లక్షలు..





**యాదగిరిగుట్ట డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయ అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# శ్రీ చెన్నకేశ్వర ఆలయంలో శ్రీ లక్ష్మీ అమ్మవారి కుంకుమార్చన



రామన్నపేట డిసెంబర్ 26 ప్రజా జ్యోతిమండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. పల్లకి సేవలో పాల్గొన్నారు.

**గొరిగే నరసింహ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినసర్పంచ్ గరిక సత్యనారాయణ.**

రామన్నపేట డిసెంబర్ 26 ప్రజా జ్యోతి.రామన్నపేట మాజీ ఎంపీటీసీ గొరిగె నరసింహ ఆకస్మికంగా మరణించగా రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దిన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, మొహమ్మద్ నాసర్ ,వనం చంద్రశేఖర్, జెల్లా వెంకటేష్, మొహమ్మద్ అక్రం, కొత్తపల్లి అబ్రహం కుమార్, మొహమ్మద్ రిజ్వాన్ , బండ లింగస్వామి, కొమ్ము శేఖర్ ,గొరిగే బీరప్ప ,మొహమ్మద్ అజార్ , పల్లెపు రవి, చింతల కృష్ణ, కక్కిరేణి రవీందర్ , తదితరులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# శత వసంతాలు పూర్తి చేసుకున్న సీపీఐ

## దామరచర్లలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**మిర్యాలగూడ, డిసెంబర్ 26,(ప్రజాజ్యోతి):**



రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యం నుండి భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లుఅన్నారు. శుక్రవారం సిపిఐ పార్టీ ఆవిర్భావం దినోత్సవం, శత వసంతాల ఉత్సవాలను పురస్కరించుకొని దామరచర్ల మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్లా కనకయ్య విచ్చేసి ఎర్రజెండానుఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 కాన్పూర్ నగరంలో నలుగురు వ్యక్తుల్లో ముఖ్యులైన ఎం ఎం రాయ్ ఆధ్వర్యంలో పార్టీ ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఆనాడు బ్రిటిష్ వారు నుండి మన దేశం విముక్తి కొరకు రాజి లేని పోరాటాలు చేసిందని నాడు పార్టీపై నిషేధం విధించారనీ అన్నారు. అయినప్పటికీ కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా తదితర ప్రజాసంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందన్నారు. గడచిన శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానంసంపాదించుకుందని గుర్తు చేశారు.భూమికోసం భుక్తి కోసం వెట్టు చాకిరి విముక్తికై నిరంకుశ నిజామును గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగలతో మూడు వేల గ్రామాల విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. ఇంతటి ఘన చరిత్ర ఉన్నటువంటి సిపిఐ పార్టీ పక్షాన కార్మికులు కర్షకులు రైతులు మహిళలు విద్యార్థులు ప్రతి ఒక్కరు పార్టీ పక్షాన ఉండాలని ప్రజా పోరాటాల్లో భాగస్వామ్యులు కావాలని అన్నారు. అలాగే శతజయంతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మం జిల్లాలో జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిజజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగ నాయక్, సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంత,సీనియర్ నేతలు జమ్ముల కోటయ్య, భాగం శేషయ్య, గజ్జల లక్ష్మీ నరసింహ రెడ్డి, పేరుపొంగు లక్ష్మయ్య,పేరుపొంగు సైదులు,దర్శనం వినయ్, శివ,రవి,వెంకన్న,రాములు, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరు లో ఘనంగా సిపిఐ 101వ సంవత్సరాల వేడుకలు

**రాజాపేట. డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి )**

భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చల్లూరు గ్రామంలో జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం గుంటి యాదగిరి అధ్యక్షతన జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం మాట్లాడుతూ చల్లూరు గ్రామం 322 సర్వేనెంబర్ లో సుమారు 1600 ఎకరాల భూమి రెవిన్యూ రికార్డులో ఉన్నది కానీ గ్రామంలో చాలా మందికి అట్టి భూమిని సీలింగ్ పట్టాలుగా టిడిపి,వైయస్సార్ గవర్నమెంట్ అయాంలో చాలామందికి పట్టాలు ఇచ్చినారు కానీ ఇప్పుడు అట్టి భూమిని ఆన్లైన్ లో కొంతమంది పేర్లు మాత్రమే వస్తున్నదన్నారు. మిగతావారి పేర్లు రాకుండా కొంతమంది గ్రామస్తులు ఆగం చేస్తున్నారాని ఆరోపించారు. అట్టి భూమి ని ఊర్లో ముగ్గురికి అప్పజెప్పారాని ఆరోపించారు.

ఈ భూమిఆన్లైన్లో ఉన్న పేర్లు ఉతాటి మల్లయ్య,పదిరి ఆగయా,చింతల లక్ష్మి, యాదగిరి, మహేశ్వరం సిద్ధులు,మునిగంట ఆలీ మాన్, మహేశ్వరం మల్లేశం, బాలమ్మ,చిక్కుడు సువర్ణ, ఉచ్చేంతల బిక్షపతి,గార రాములు,రేణిగుంట నర్సింలు ఇంకా ఉన్నారన్నారు.వీరందరికీ ఒక్కొక్కరికి రెండు లేదా మూడు ఎకరాల భూమి వారి పేరు మీద ఆన్లైన్లో భూభారతిలో వస్తున్నాయి కానీ కబ్జాలో ఎంతమంది ఉన్నారు ఎంతమంది లేరు మాదగ్గర సీలింగ్ పట్టాలు వివరాలు చాలా ఉన్నాయాని అన్నారు. ఈరోజు గ్రామంలో సాల్వ్ కంపెనీ మరియు నారాయణరావు వాళ్లకి ఇంత భూమి ఎలా వచ్చింది ఎక్కడి నుంచి వచ్చింది వారికి ఎవరు సహకరించారు అన్ని రికార్డులు ఉన్నయాన్నారు. ఊరు వారికి లేని కబ్జాలు వీరికి ఎవరు ఇచ్చారు గ్రామంలో క్రషర్ మిషన్ వల్ల భూములు ఖరాబ్ అవుతున్నాయి,జంతువులు కరబుఆవుతున్నాయన్నారు.వీళ్ళకి గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ నెంబర్లు ఒకవేళ పర్మిషన్ ఇస్తే పెద్ద ఉద్యమం చేస్తాం కలెక్టరేట్ ముట్టడిస్తాం.అన్నారు. ఈ క్రషర్ మిషన్ వల్ల ఎవరికి లాభం,గ్రామంలోని ఎవరికైనా యువతకు ఉద్యోగాలు వచ్చాయా అని అన్నారు. మీరు కమ్యూనిస్టు పార్టీకి గ్రామం తరపున సపోర్ట్ గా ఉంటే కమ్యూనిస్టు జెండాలు పాతి మన భూములు మనం తెచ్చుకుందాం. భూమికి నిరుపేదలకు భూములు ఇప్పించుకుందాం అనిన్నారు. ఊరగుట్ట కబ్జా గురై అవకాశాలు ఉన్నాయి కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు అన్నారు. చల్లూరు గ్రామ శాఖ కార్యదర్శి గుంటి యాదగిరి మాట్లాడుతూ సర్వే నెంబరు 322 లో ఎటువంటి అక్రమాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం గ్రామానికి మేలు జరిగే తీర్మానాలు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి మూల పోచయ్య, రాజపేట మండలం సహాయ కార్యదర్శి ఇంజ హేమలత,సిపిఐ సీనియర్ నాయకులు పెంట రమేష్, న్యాయవాది, ఉచ్చేంతల రామకృష్ణ, గుమ్ముల నాగేందర్, బొంత ప్రవీణ్,గడల బిక్షపతి,వల్లూరి స్వామి, చిక్కుడు స్వామి, పల్లెపాటి పాండరి,కుడుదుల తిరుపతి, సార్ల రాధాకృష్ణ,కోట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మనలోని వివిధ గ్రామాల్లో జేండావిష్కరణ చేయడం జరిగింది. రఘునాథపురం లో దస్తగిరి వెంకటాపురంలో మంగా ఐలయ్య గొల్లూర్ రాములు గ్రామంలో వారి వారి గ్రామాల్లో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది.



# 30 ఏండ్ల తర్వాత అపూర్వ కలయిక

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆల్ఫా హై స్కూల్ 1993..96 బ్యాచ్ రీయూనియన్

**రామన్నపేట డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**

కాలం దూరం చేసిన స్నేహ బంధాలు, మూడు దశాబ్దాల తర్వాత కలిసిన బాల్య స్నేహాలు మళ్లీ దగ్గరయ్యాయి. ఆల్ఫా హై స్కూల్ పూర్వ విద్యార్థులు 30 ఇయర్స్ యూనియన్ (పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆల్ఫా హై స్కూల్ 1993?96 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల అనంతరం మళ్లీ ఒకే చోట కలుసుకుని ఆత్మీయ అనుబంధాలను పంచుకున్నారు. గురువారం రోజు రామన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎంతో ఉత్సాహభరితంగా, భావోద్వేగంగా కొనసాగింది. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, విద్యార్థి దశలోని అనుభవాలు, గురువుల సహకారం, పాఠశాల జీవితంలోని మధుర క్షణాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాటి గురువులను పూల వర్షంతో, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించి, కొంతకాలం క్రితం మరణించినటువంటి సహచర విద్యార్థిని బట్టె సంతోషిని స్మరించుకుంటూ గురువులు, విద్యార్థులు రెండు నిమిషాల మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. విద్యార్థుల స్వీయ పరిచయంతో ప్రారంభమైన ప్రసంగం జీవితంలోని మధుర జ్ఞాపకాలను పంచుకునే వేడుకగా కొనసాగింది. విద్యార్థి దశలో గురువులు అందించిన మార్గదర్శకాలు తమ జీవితాల్లో కీలక పాత్ర పోషించాయని పలువురు విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. కొందరు విద్యార్థులు తమ జీవిత ప్రయాణంలో పాఠశాల ఇచ్చిన విలువలు ఎంతో ఉపయోగ పడ్డాయని వివరించారు. అనంతరం అతిథులుగా పాల్గొన్న ఆల్ఫా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ సార్, సత్యనారాయణ సార్, సురేష్ సార్, మమతా మేడం, అస్మత్ ఉన్నీసా మేడంలు మాట్లాడుతూ..మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఇలా అందరి కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మీరు ఈ స్థాయికి ఎదగడంలో విద్యతో పాటు విలువలను మరిచి పోలేదని నేడు స్పష్టంగా కనిపిస్తోంది పేర్కొన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు మీ జీవితాలకు బలంగా నిలిచాయని, మంచి మనిషిగా ఉండడమే నిజమైన విజయమని వివరించారు. మల్లికార్జున సార్ ప్రత్యేకంగా మాట్లాడుతూ..ఈ పాఠశాల నుంచి చదువుకున్న ఎందరో విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇతర ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారని, అలాంటి వారందరూ ఒక వేదికగా ఏర్పడి కన్నతల్లి లాంటి పుట్టిన ఊరు కోసం, ఊరి ప్రజల కోసం ఏవైనా సాంఘిక, వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. విద్యార్థులుగా మీరు మాకు ఇచ్చే గురుదక్షిణ అంతకంటే మరొకటి ఉండదని అన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన విద్యార్థులు సాధ్యమైనంత మేరకు తమ వంతు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కలయిక మీ విద్యార్థులకే కాదు, మా సహచర ఉపాధ్యాయులందరికీ కూడా గొప్ప వేదిక అని కొనియాడారు. ఈ రీయూనియన్ ద్వారా మళ్లీ



పాత స్నేహ బంధాలు బలపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఉపాధ్యాయులను పూలమాలవేసి శాలువాతో సన్మానించి, 30 ఇయర్స్ రీ యూనియన్ జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల చేతులపై జ్ఞాపకలను అందుకొని, గ్రూప్ ఫోటోతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో.. పూర్వ విద్యార్థులు భవాని, ఉమా, రజిత, వరలక్ష్మి, సర్ద చంద్రశేఖర్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ ముస్తాక్ అలీ, తడకమళ్ళ చంద్రశేఖర్, రత్న మధు బాబు, పొట్ట రవి, బొల్లం శ్రీనివాస్, శంభాల ఆంజనేయులు, ఎదుగాని మహేందర్, వెంకన్న చారి, గర్దాసు ఉపేందర్, డాక్టర్ కల్యాణ వరప్రసాద్, మందాడి నవీన్ రెడ్డి, చెరుకు ఉపేందర్ పాల్గొన్నారు.

# గురిగి నర్సింహ పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి**

రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీస గొరిగే నరసింహ అకస్మాత్తుకంగా గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం,సర్పంచ్ లు కంభంపాటి శ్రీనివాస్,గర్దాస్ విక్రమ్, నీల దయాకర్, బందెల రాములు,మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, ఎండి ఆమీర్, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, ఎస్.కె చాంద్,కన్నెబోయిన బలరాం,పోతరాజు సాయి జడ సంతోష్,బత్తుల వెంకన్న,కూనూరు ముత్తయ్య, కాటేపల్లి యాదయ్య, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ, నల్ల సైదులు, బాసాని రాజు, ఎండి మోసబ్, సుర్వి సత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరలు పంపిణీ

నూతనకల్.. డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:తెలంగాణ రాష్ట్ర సర్కారు మహిళలకు పెద్ద పీట వేస్తుందని కొనియాడారు దిర్శనపల్లి సర్పంచు పాండువుల లింగన్న.. శుక్రవారం గ్రామంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు ఆయన.. ఈ సందర్భంగా



సర్పంచ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అమలవుతుండడంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పూర్తిగా నమ్మకంతో ఉన్నారని కొనియాడు.. అందువల్లనే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గంట వెంకన్న సుమతి గ్రామస్తులు పాల్గొన్నారు..

# చెవిటి వెంకన్న యాదవ్ ను కలిసిన వెంకేపల్లి సర్పంచ్



నూతనకల్.. డిసెంబర్ 26 ప్రజాజ్యోతి :మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామ సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన ఇమ్మడి జయకుమార్ రైతు కమిషన్ సభ్యులు డిసిసి మాజీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ను శుక్రవారం గుమ్మడవెల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చెవిటి వెంకన్న యాదవ్ సర్పంచ్ జయకుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంట్ల చంద్రారెడ్డి, తోణుకునూరి సైదులు గౌడ్, పాల్వాయి పరశురాములు, ప్రసాద్, కట్ట సంజీవరెడ్డి, గంగాధరి శ్రీధర్, లక్ష్మణ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కుటుంబ కలహాలతో పిల్లలతో సహా వివాహిత అదృశ్యం

**మిర్యాలగూడ, డిసెంబర్ 26,( ప్రజాజ్యోతి ):**

కుటుంబ కలహాల నేపథ్యంలో పిల్లలతో సహా వివాహిత అదృశ్యమైన సంఘటన శుక్రవారం పట్టణంలోని రెడ్డి కాలనీలో వెలుగు చూసింది. వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణ్ రావు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని రెడ్డి కాలనీ చెందిన రమావత్ తిరుపతి టిఫిన్ సెంటర్లో వర్కర్ గా పని చేస్తున్నాడు. అతనికి భార్య రమావత్ దివ్య, కూతుళ్లు రమావత్ రక్షిత(9), రమావత్ మన్విత (6) వున్నారు.శుక్రవారం తిరుపతి భార్యపై అనుమానంతో గొడవ పడటంతో దివ్య తన ఇద్దరు కూతుళ్లను తీసుకొని ఎక్కడికో వెళ్ళిపోయింది. తన భార్య పిల్లల ఆచూకీ తెలియకపోవటంతో తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. వారి ఆచూకీ తెలిసినట్లయితే వన్ టౌన్ పోలీసులకు 8712670149,8712582083 నెంబర్లకు సమాచారం అందజేయాలని సిఐ కోరారు.





# బీసీ నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పై జరిగిన దాడి పట్ల ఖండన

**బీసీలకు అండగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ**

**టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):నల్గొండ బీజేపీ కార్యాలయంలో బీసీ నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఆర్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.బీసీ నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఎదుగుదలను సహించలేకనే ఆయనపై అగ్రవర్ణ నాయకులు దాడికి పాల్పడ్డారని అన్నారు.రాష్ట్రంలో బీసీలలో చైతన్యం వచ్చిందని,ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాలలో పోటీ చేసి అగ్రకుల నాయకులపై గెలుపొందారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను మోసం చేసిందన్నారు.రాబోయే ఎన్నికలలో బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటిలు ఏకమై అగ్రకుల నాయకులను ఓడించాలని అన్నారు.రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో బీసీలదే రాజ్యాధికారమని తెలిపారు.బహుజన వర్గాలపై జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా బహుజన వర్గాల నాయకులు ఏకం కావాలని, తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు.బీసీలకు అండగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉంటుందన్నారు.రాబోయే ఎన్నికలలో అగ్రకుల నాయకులను,పార్టీలను ఓడించే విధంగా టీఆర్పీ ఆద్వర్యంలో వ్యూహ రచన చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో టిఆర్పి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్,ఆత్మకూర్ (ఎస్)మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, బోడపట్ల మధు, బాల్మీకి దీపంమాల, వర్రె కవిత, లింగాల సైదులు, ఆరాల రమేష్, సేవ్యా నాయక్, జానయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గొరిగే నరసింహ మరణం ఏఐటీయూసీకి, హమాలీ సంఘానికి తీరని లోటు సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**రామన్నపేట,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

రామన్నపేట మాజీ ఎంపీటీసీ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మరియు సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే నరసింహ అకాల మరణం ఏఐటీయూసీకి మరియు సివిల్ సప్లై హమాలీ యూనియన్ కు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు.గొరిగే నర్సింహ మృతదేహానీ పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి దామోరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లానుండి దాదాపు 30 సంవత్సరాలుగా సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా



ప్రధాన కార్యదర్శిగా పనిచేసే యాదాద్రి భువనగిరి జిల్లా వేరుపాటు అయిన తర్వాత కూడా సంఘానికి జిల్లా కార్యదర్శి పనిచేస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించారని నర్సింహా ఏఐటీయూసీ మరియు హమాలి యూనియన్ పట్ల నిబద్ధతతో ఉండేవారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లయ హమాలీలు తమ ఎగుమతి దిగుమతి పనులను నిలుపుదల చేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి ఉట్కూరి నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మండల అధ్యక్షులు బత్తుల సత్యం ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, గౌరవంతల శ్రీనివాస్ , నల్గొండ హమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకన్న , జగన్, స్వామి, తదితరులు జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలీలు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం అమానుషం

**మునగాల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

సిపిఎం పార్టీ నాయకుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం సరైనది కాదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, నారాయణ గూడెం సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు ఖండించారు . శుక్రవారం నారాయణ గూడెంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 14న జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థి కాంపాటి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిపైన గెలుపొందినారు. కొమ్ము మధుబాబు సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా 5వ వార్డు గెలుపొందినారు. ఇది జీర్ణించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ చెందిన కుల ప్రస్తావన తో కొమ్ము మధు బాబు పై అసభ్యకరమైన బూతులు తిట్టుచు నీవు మాల కులం వాడివి మాదిగ కులం తరపున పోటీ చేసి మన కులం తరుపున సర్పంచి అభ్యర్థిని ఓడిస్తావని దాడి చేసినారు. ఇట్టి విషయంపై సిపిఎం పార్టీ తరపున గెలిచిన కాంపాటి వెంకటేశ్వర్లు మరి కొంతమంది సిపిఎం పార్టీ నాయకులు మధుబాబుని పలకరించుటకు 15 తారీకు ఉదయం ఇంటికి పోగా అక్కడ ఉన్న బీఆర్ఎస్ పార్టీ చెందిన కొంతమంది నాయకులు ఓటమిని జీర్ణించుకోలేని వాళ్లు సిపిఎం పార్టీ నాయకుల పైన దాడి చేసినారు ఇట్టి విషయంపై మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ వారి పైన ఫిర్యాదు చేసినారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ తప్పును కప్పిపుచ్చుకొనుటకు సిపిఎం పార్టీ నాయకుల పైన తప్పుడు పద్ధతుల్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును బనాయించి అక్రమ పద్ధతిలో కేసు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడెం సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు, సురేష్, లింగయ్య, మధుబాబు,కొచ్చర్ల శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్రహం మాదిగ, నాగరాజు మాదిగ, రోశయ్య రవి తదితరులు పాల్గొన్నారు



# నూతన సర్పంచుకు సన్మానం

**మునగాలడిసెంబర్ 26(ప్రజా జ్యోతి):**

?మునగాల మండలం రేపాల గ్రామం నూతన సర్పంచ్‌గా ఎన్నికైన మొగిలిచర్ల సత్యనారాయణను పశువైద్య అధికారి మమత సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సావిత్ర, గోపాల్ మిత్ర గొల్లపూడి శ్రీనివాస్ మరియు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి

నాగార్జునసాగర్ డిసెంబర్ 26 జ్యోతి జ్యోతివిజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది.శుక్రవారం నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన నల్లమల వెంకటేశ్వర్లు (65) హిల్ కాలనీ క్రషర్ దగ్గర జాలర్లు కృష్ణానది కి వెళ్లే మార్గంలో వెళ్లి అక్కడ చెట్టుకు ఉరి వేసుకున్నట్లు వారు తెలిపారు.గత వారంలో జమ్మలమడుగు వద్ద కుడి కాలువలో నీటిలో దూకి ఆత్మహత్యాయత్నం చేయగా అక్కడే స్నానం చేస్తున్న అయ్యప్ప స్వాములు కాపాడినరని కుటుంబ సభ్యులు తెలిపారు. చనిపోయిన వ్యక్తికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు సమాచారం.ఈ కేసును నల్లమల్ల వెంకటేశ్వర్లు కుమారుడు నల్లమల శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై ముత్తయ్య కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

